WWW.EPAPER.MAHAADAILY.COM

Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక

ఖమ్మం

29-03-2025

భద్రాద్రి కొత్తగూడెం



## సత్తుపల్లి అభివృద్ధికి కీలక అడుగు

**ముఖ్యమంత్రి వద్ద ఎమ్మెల్యే మట్టా రాగమయి వినతి** 07



**ఖమ్మం, మహా :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో మరో ముందడుగు పడింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో కలుసుకున్నారు.

## అంతా మా ఇష్టం.. నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లు

02

**ఉప ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న కాంట్రాక్టర్లు**

నిద్రమత్తులో అధికారులంటూ స్థానికుల ఆగ్రహం



బోనకల్, మహా :నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తారు.. చేసిందే పనిగా చేసుకుంటుపోవడం.. సంబంధిత అధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆశయాలకు కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం

04




ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి

టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి

జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**కూసుమంచి, మహా :** విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు.

## రైతుల ఆక్రోశం కదిలివచ్చిన కాషాయ దండు



- ధరణి తలుపు మూసిన కాంగ్రెస్... పోరుబాట పట్టిన బీజేపీ
- ఖమ్మం ధర్నా చౌక్‌లో కిక్కిరిసిన బీజేపీ దీక్ష
- ఉమ్మడి జిల్లాల నుంచి 2000 మందికి పైగా రైతుల హాజరు
- నాలుగు గంటల పాటు కొనసాగిన సత్యాగ్రహ దీక్ష

05

Follow: @ANNTELUGU
29-03-2025 | శనివారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అంతా మా ఇష్టం..

# నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లు

## ఉప ముఖ్యమంత్రి ఆశయాలకు తూట్లు పొడుస్తున్న కాంట్రాక్టర్లు


## నిద్రమత్తులో అధికారులంటూ స్థానికుల ఆగ్రహం

**బోనకల్, మహా :** నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేస్తారు.. చేసిందే పనిగా చేసుకుంటుపోవడం.. సంబంధిత అధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆశయాలకు కాంట్రాక్టర్ తూట్లు పొడుస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు, కోట్ల రూపాయాల పనులను మమ అన్పించి చేతులు దులుపుకోవడం ఇది బోనకల్ మండలం పరిధిలో జరుగుతున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల దుస్థితి.



**నాణ్యత నామమాత్రమే**

నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసిన భట్టి విక్రమార్క ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏర్పడిన అతికాలంలోనే నియోజకవర్గంలో బోనకల్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ నలువైపుల నుంచి సౌకర్యంవంతంగా ఉండేందుకు కనెక్టివిటీ బీటీ డబల్ రోడ్లకు భారీ ఎత్తున నిధులు మంజూరు చేయడం జరిగింది, అందులో భాగంగా లక్ష్మీపురం నుంచి పాతర్లపాడు గ్రామం వరకు 2.77కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయి,గత ఏడాది మార్చి10న రోడ్డు నిర్మాణ పనులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపన కూడా చేయడం జరిగింది,ఆబీటీ రోడ్డు నిర్మాణ పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ మూడు నెలల కిందట నిర్మాణ పనులను ప్రారంభించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 3.15 కిలోమీటర్ల దూరానికి 3.75 మీటర్ల వెడల్పు మొదటి లేయర్ గా మట్టి,12 ఇంచులుగా రెండు లేయర్ల మిక్స్డ్ కంకర,బీటీ వేయాలి. అయితే సంబంధిత అధికారుల పర్యవేక్షణలో పనులు ప్రారంభించాల్సి ఉండగా నిబంధనలకు తూట్లు పొడుస్తూ కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించారనే విమర్శలు వస్తున్నాయి.మట్టి లేయర్ నిబంధన కంటే అధికంగా పోసి చదును చేసి పైన నామమాత్రంగా కంకర లేయర్లు,తారు వేసినట్లు స్థానిక రైతులు పేర్కొంటున్నారు.కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇష్టారాజ్యంగా పనులు చేస్తూ నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు.చాలా ప్రదేశాలలో కాల్వలు ప్రమాదకరంగా ఉన్నా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



**పొలాల తూముల ఏర్పాటు పై ఫిర్యాదు..**

రోడ్డు నిర్మాణంలో భాగంగా ఎక్కువ భాగం పనులు కాల్వల వెంబడి వేస్తున్నారు. అయితే ప్రధాన కాల్వ నుంచి పంట పొలాలకు నీరందించే పైపులను తొలగించి తక్కువ వెడల్పు గల పైపులు వేస్తున్నారని అక్కడక్కడ వినిపిస్తుంది. రైతులకు నష్టం జరిగే విధంగా పైపులు వేయడం వలన రాబోయే రోజుల్లో పంటలకు నీరందే విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపులు వేసిన చోట సైడ్ వాల్ కూడా కట్టకుండా వదిలేశారు. దీనివల్ల ప్రమాదాలు జరగనున్నట్లు రైతులు వాపోతున్నారు.

**నిబంధనలు పాటించాల్సిందే.. మొండితోక నవీన్ కుమార్,ఏఈ, (పంచాయతీరాజ్)**

రోడ్డు నిర్మాణంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాల్సిందే. పైపుల వేసిన చోట కల్వర్టు నిర్మించాలి, చిన్న పైపులు వేసిన చోట వాటిని తొలగించి మీటర్ పైపులు వేయాలని గతంలో కాంట్రాక్టర్ ను ఆదేశించాం. రోడ్డు పనులపై త్వరలో పర్యవేక్షణ చేస్తాం.

# మాఫీపై మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



**కారేపల్లి, మహా :** రైతు రుణమాఫీపై రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాటమార్చి మోసం చేస్తుందని తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకాంబరం, వజ్జా రామారావు విమర్శించారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ అధికారంకోసం ఆరు గ్యారంటీలు, 420 వాగ్ధానాలు చేసిన కాంగ్రెస్ వాటి అమలుకు జీవో తెస్తున్నట్లు నాటకాలు ఆడిరదన్నారు. అచరణలో పావువంతు కూడా చేయకుండా అన్ని చేసినట్లు ప్రకటనలు ఇచ్చుకోవటం అవివేకమన్నారు. రైతు భరోసా ఒక విడుత ఎగవేసిన ప్రభుత్వం, రైతు రుణమాఫీని 30 శాతం మందికి మాత్రమే చేసి పూర్తిగా చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించటం విచారకరమన్నారు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులకు మంత్రి ప్రకటన ఆశానిపాతంగా మారిందన్నారు. వరి ధాన్యంకు బోనస్ చాలా మంది రైతులకు ఇవ్వలేదన్నారు. పంటల దిగుబడి తగ్గి, పంట ధరలు రోజురోజుకు పడిపోతున్న రైతు బాధలు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రైతును మోసం చేస్తే ప్రభుత్వానికి పుట్టగతులుండవని హెచ్చరించారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, బోనస్ లపై రైతులకు సమీకరించి పోరాటాలతో ప్రభుత్వానకి కనువిప్పుకల్గించనున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కరపటి సీతారాములు, బోజెడ్ల గోవిందరావు, పాసిన్నినాగేశ్వరరావు, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 31 నుండి కోట మైసమ్మ

# పవిత్ర బ్రహ్మోత్సవాలు



**కారేపల్లి, మహా :** ఉసిరికాయలపల్లి శ్రీకోట మైసమ్మ తల్లి పవిత్ర బ్రహ్మోత్సవాలు ఈనెల 31 నుండి నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పర్స పట్టాభి రామారావు, దేవాదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి వేణుగోపాలచార్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఉత్సవాలలో భాగంగా తొలి రోజు విఘ్నేశ్వర పూజ, అమృత మహామృత్యంజయ పశుపతి హోమం, రెండోవరోజు భ్రమరాంబసమేత రామలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అమ్మవారికి జలబిందేల అభిషేకం, మహిళలచే సామూహిక కుంకుమార్చన 3వ రోజుమహా పూర్ణాహుతి, పవిత్రారోపణము ఉంటుందని తెలిపారు. బ్రహ్మోత్సవాలలో ఇల్లెందు పట్టణానికి చెందిన మార్గదర్శిని విద్యాసంస్థల యాజమాన్యం, కాకతీయ స్కూల్ యాజమాన్యం, సింగరేణి మర్చంట్ అసోసియేషన్ సహకారంతో మూడు రోజులు భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు పాల్గని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గిరిజన గ్రామాలకు బస్

### ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట్రావు




**మహా, భద్రాచలం :** గిరిజన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలనే ఉద్దేశతో భద్రాచలం ఆర్ టీ సి అధికారులు నూతన సర్వీస్ లను ప్రవేశపెట్టారు. శుక్రవారం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బస్ ను ప్రారంభించారు. ఈ బస్ సర్వీస్ లక్ష్మీనగరం గ్రామం మీదుగా ఉదయం 06.00 గంటలకు భద్రాచలం నుండి బయలుదేరి పాలిటెక్నిక్ కాలేజ్, తునికి చెరువు, చీపురుపల్లి, మారాయిగూడెం, ఆర్లగూడెం, మహాదేవపురం మీదుగా లక్ష్మీనగరం చేరుకొని లక్ష్మీనగరంలో ఉదయం 08.00 గంటలకు తిరిగి భద్రాచలంకు బస్సు బయలు దేరుతుంది. అదే విధముగా సాయంత్రం 17.30 గంటలకు భద్రాచలం నుండి లక్ష్మీనగరం బయలు దేరి, లక్ష్మీనగరంలో సాయంత్రం 19.15 గంటలకు తిరిగి భద్రాచలం బస్సు బయలు దేరుతుందని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్ రావు మాట్లాడుతూ, గిరిజన మారుమూల ప్రాంత ప్రజలకు ప్రతిరోజు బస్సు సౌకర్యం అందుబాటులో ఉన్నందున,వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో మేనేజర్ బి తిరుపతి, అసిస్టెంట్ మేనేజర్, గౌతమీ, ప్రసాద్, సురేష్ తో పాటు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్వాసితులకు చెక్కులు పంపిణీ



**మహా, భద్రాచలం :** భద్రాచలం రామాలయం అభివృద్ధిలో భాగంగా ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు భద్రాచలం ఆర్ డి ఓ దామోదర్ పరిహారంకు సంబంధించిన చెక్కులు అందజేశారు. మొత్తం 43 ఇండ్లు తొలగించాల్సి ఉంది. ఆర్ ఆర్ ప్యాకేజి ప్రకారం పరిహారంతో పాటు ఇంటి స్థలం, కుటుంబం తరలి వెళ్లేందుకు కూడా ప్రత్యేక ప్యాకేజి ఇస్తున్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
29-03-2025 | శనివారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం


# ఢిల్లీలో..రైల్వే బోర్డు చైర్మన్ ను కలిసిన

## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

### డోర్నకల్- మిర్యాలగూడ,గద్వాల అలైన్మెంట్ పై చర్చ



**ఖమ్మం, మహా :** పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా..డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ అ లైన్మెంట్ గురించి చర్చించారు. ఖమ్మం ఎంపీ వివరించిన తీరును బట్టి.. రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించిన అంశాలను కచ్చితంగా పరిశీల నలో ఉంచుకుంటామని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

# సీఎంఆర్ఎఫ్ తో నిరుపేదలకు ఊరట

## ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో వక్తలు




**ఖమ్మం, మహా :** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సత మతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నా యకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యా లయంలో జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్ధిదారులకు రూ. 9,33,500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్ధిదారులకు రూ. 5,91,500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారుల కు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల కు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నా రు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ , మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సొసైటీ లో

# రైతు సేవల విస్తరణ

## రుణాల రెన్యూవల్ తో 3శాతం వడ్డీ రాయితీ




**కారేపల్లి, మహా :** కారేపల్లి సొసైటీలో రైతుసే వలను విస్తరించటం జరుగుతుందని సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో మహాజన సభ సమావేశం జరిగింది. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ సంఘం మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 6677 మంది సభ్యులతో విస్తరించి ఉందన్నారు. సంఘంలో 3301 రైతులకు రూ. 19.45 కోట్లు రుణాలు అందించామన్నారు. రైతులు తప్పని సరిగా తమ పంట రుణాలను రెన్యూవల్ చేసు కోవాలని దాని ద్వారా 3 శాతం కేంద్రప్రభుత్వం రాయితీ వస్తుందన్నారు. సకాలంలో రెన్యూవల్ చేయించుకోని వారికి వడ్డీ రాయితీ రాక పోగా 13శాతం వడ్డీతో పాటు చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. సంఘంలో 3792 మందికి రూ.19.46 లక్షల రుణమాఫీకి ప్రభుత్వానికి ప్రతిపాధనలు పంపితే కేవలం 1459 మందికి మాత్రమే రూ.5.50 కోట్లు 38 శాతం మందికి మాత్రమే మాఫీ జరిగిందని తెలిపారు. గతేడాది సంఘం పరపతి, పరపతేతర వ్యాపారాల ద్వారా రూ.39.25 లక్షలు లాభం ఆర్జించిద న్నారు. సంఘం పరిపాలన భవనంకు అదనపు గదులు, సంఘం ఆవరణంలో డీసీసీబీ బ్రాంచికి నూతన భవన నిర్మాణంకు మహాజన సభ తీర్మా నించింది. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షు లు దారావత్ మంగీలాల్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్యనారాయణరెడ్డి, డీసీసీబీ సూపర్‌వైజర్ కొంగర వేణు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, ఎల్లంకి పాప, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరీమణులకు రంజాన్ తోఫా పంపిణీ




**సత్తుపల్లి, మహా :** పట్టణ ప్రజలకు కమల్ మిత్ర ఆటో కన్సల్టేన్సీ, కమల్ మిత్ర బజాజ్ షో రూమ్ వ్యవస్థాపకులు షేక్ షాకీర్, కుమారులు కమల్ పాషా, రెహ్మాద్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని సుమారు 400 ముస్లిం కుటుంబాల మహిళలకు పేద హిందూ మహిళలకు రంజాన్ "తోఫా"రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సం వత్సరం రంజాన్ పండుగ సందర్భంగా పేద కుటుంబాలకు సహాయం అందిస్తున్న షాకీర్ కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు ముందస్తు పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలి పారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు, మహిళలు పాల్గొన్నారు.

# కూసుమంచి మండలంలో పర్యటించిన కందాళ

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కూసుమంచి, మహా :** పాలేరు నియోజవర్గం మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం కూసుమంచి మండలంలో పర్యటించారు. కూసుమంచి మండలం పాలేరు కేంద్రమైన ఇటీవల కాలంలో అనారోగ్యా కారణంగా ఎడవల్లి మాణిక్యమ్మ చనిపోగా, విషయం తెలుసుకొని వారి కుమారుడు ఎడవల్లి రాంరెడ్డి వారి స్వగృహం నందు పరామర్శించారు. అనంతరం నాయకన్ గూడెం గ్రామంలో పర్య టించిన కందాళ ఉపేందర్ రెడ్డి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలం పె రికిసింగారం గ్రామంలో మహిళా అధ్యక్షురాలు తిప్పని అలివేలమ్మ భర్త భుజంగ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కాగా విషయం తెలుసుకు న్న పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి వారి స్వగ్రాహం నందు పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు తెలుసుకున్న వారిని వారి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, మాజీ ఎంపీటీసీ బజ్జురి రాంరెడ్డి,జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న, బీసీ సెల్ నూకల మల్లయ్య,దాసరి వెంకన్న,మాజీ డైరెక్టర్ పడిశాల గోపి,బత్తుల ఉప్పయ్య, మాజీ సొసైటీ చైర్మన్ బొక్క వెంకట నరసింహారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సంద్ర బజార్,మాజీ డైరెక్టర్ దొంగరి శ్రీనివాసరావు,బుర్రి వెంకటేశ్వర్లు జూకూరి జానకి రాములు,కుర్రి ముత్తయ్య ,భూక్య బిక్కు నాయక్, కూసుమంచి మండల మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి
- టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి
- జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





**కూసుమంచి, మహా :** విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మ, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మ నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

> **జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు. పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు.**

మనం రెగ్యులర్ గా చదవడం అలవర్చుకుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ రెడ్డి భౌతికకాయనికి నివాళులర్పించిన భీమిరెడ్డి



**కూసుమంచి, మహా :** కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, ముదిరెడ్డి గోపాల్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చనిపోయిన గోపాల్ రెడ్డి పార్థిక దేహానికి నివాళులర్పించారు. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి చేకూరాలని వారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి సంతాప సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మట్టే గురవయ్య, మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, స్థానిక మాజీ ఎంపీటీసీ లింగారెడ్డి, మారోజు భీష్మాచారి, గొల్లపూడి వీరన్న, దామోదర్, సుధీర్ రెడ్డి పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మహా :** ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు. జిల్లాలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద ఎస్సీ నిరుద్యోగులకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి ప్రణాళిక ఆమోదించిందని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల సంబంధిత ఎస్సీ నిరుద్యోగ యువత https://tgobmmsnew.cgg.gov.in వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు పూరించిన దరఖాస్తు ఫారంను డౌన్లోడ్ చేసుకుని హార్డ్ కాపీని అవసరమైన పత్రాలను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల ప్రజా పాలన సేవా కేంద్రంలో, పట్టణ ప్రాంతాల లోని అభ్యర్థులు మున్సిపల్ కమీషనర్ /జోనల్ కమీషనర్ కార్యాలయంలో సమర్పించాలని, మరిన్ని వివరాలకు జిల్లా ఎస్.సి. కార్పొరేషన్ కార్యాలయం నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## రైతుల కోసం "చేనుకు - సేవ"

### తుమ్మల యుగంధర్




**ఖమ్మం టౌన్, మహా :** రైతుల పంటరాబడి, ఆదాయాన్ని పెంచాలనే సంకల్పంతో యువ నాయకులు తుమ్మల యుగంధర్ ప్రారంభించిన "చేనుకు సేవ" కార్యక్రమం రఘునాథపాలెం మండలం మంచుకొండ బూడిదంపాడు చెరువులో ప్రారంభమైంది. చెరువులను పూడికతీయడం ద్వారా భూగర్భ జల నిల్వలను పెంచి, నీటి ఎద్దడి సమస్యను తగ్గించడంతో పాటు, చెరువు పూడిక మట్టిని రైతులకు అందించడం ద్వారా వ్యవసాయాన్ని బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం సాగుతోంది. చెరువు పూడిక మట్టిని పొలాల్లో వినియోగించడం వల్ల భూమి సారవంతత పెరిగి, వ్యవసాయ ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. ప్రకృతి సిద్ధమైన పోషకాలు సమృద్ధిగా ఉండే ఈ మట్టి వాడకం ద్వారా యూరియా, డి.ఏ.పి వంటి రసాయనిక ఎరువుల వినియోగాన్ని 50 శాతం తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. దీని ప్రభావంగా రైతుల భారం తగ్గి, మట్టికి సహజసిద్ధమైన పోషకాలు అందడంతో పంట దిగుబడి 15 నుంచి 20 శాతం వరకు పెరుగుతున్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. చెరువులను పూడికతీయడం వల్ల భూగర్భ జల నిల్వలు మెరుగై, భవిష్యత్తులో సాగు నీటి లభ్యత పెరుగుతుంది. ఎండాకాలంలో నీటి సమస్య తక్కువగా ఉండేలా ఈ చర్య ఉపయోగపడుతుంది. వర్షపు నీరు అధికంగా నిల్వ ఉండే విధంగా చెరువు లోతు పెరగడం వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరిగి, పొలాలకు సాగు నీరు సమృద్ధిగా అందే పరిస్థితి ఏర్పడుతోంది. "చేనుకు సేవ" ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని అందించడమే ప్రధాన లక్ష్యంగా తుమ్మల యుగంధర్ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమం మరిన్ని ప్రాంతాలకు విస్తరించి, వ్యవసాయంలో అభివృద్ధి దిశగా రైతులను ముందుకు తీసుకెళ్లే విధంగా మారుతుందనే విశ్వాసంతో ఆయన ఈ పనులను సమర్థవంతంగా అమలు చేస్తున్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మండల అధికారులు

### మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు




**బోనకల్, మహా:** ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని మండల తాహాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అన్నారు.శుక్రవారం స్థానిక రైతు వేదిక ఆవరణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి మండల తాహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్,ఎస్సై మధుబాబు, మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్యలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అల్లా దయతో అందరూ సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.ఇఫ్తార్ విందుతో ఉద్యోగుల్లో స్నేహభావం పొందుతుందన్నారు.ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు.అల్లా కృప అన్ని వర్గాల ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. ముస్లిం మండల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో,గిరిధావర్ నవీన్ కుమార్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,సిపిఎం మండల కార్యదర్శి కీలారు సురేష్,టీడీపీ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, షేక్ హిమామ్ వలి,వివిధ శాఖల చెందిన ముస్లిం మైనారిటీ ఉద్యోగులు,అధికారులు, మత పెద్దలు సిబ్బంది పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

**నేలకొండపల్లి, మహా :** మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పాలేరు మాజీ శాసనస భ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. తిరుమలాపురం, పైనంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శిం చారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరా మర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించా రు. ఆయన వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షు డు వున్నం బ్రహ్మయ్య. నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కుక్కల సామేల్, తెల్లగొర్ల లింగస్వామి, సిద్దయ్య, మాదాసు ఆదాం, పిడమర్తి అఖిల్. ఎర్రా కోటేశ్వరరావు, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు. పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో శుక్రవారం పాలేరు మాజీ శాసనస భ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పర్యటించారు. తిరుమలాపురం, పైనంపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శిం చారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ను పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య. నాయకులు మరికంటి రేణుబాబు, కమదన ప్రవీణ్, కుక్కల సామేల్, తెల్లగొర్ల లింగస్వామి, సిద్దయ్య, మాదాసు ఆదాం, పిడమర్తి అఖిల్. ఎర్రా కోటేశ్వరరావు, లింగం యలమంద తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కుమారస్వామితో
## భేటీ అయినా ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం, మహా :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామితో శుక్రవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు. ఎంపీ రవిచంద్ర పార్లమెంటులోని మంత్రి ఛాంబర్ లో ఆయన్ను కలిసి ఆదిలాబాద్ వద్ద ఉన్న సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్లాంటును పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ వినతిపత్రం అందజేశారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధి చేయడంలో భాగంగా నెలకొల్పిన ఈ పరిశ్రమ కొన్నేళ్లుగా మూతపడడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారని ఎంపీ రవిచంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. ఈ విషయమై మాజీ మంత్రి జోగు రామన్న నాయకత్వాన కార్మిక నాయకులతో కూడిన ఒక ప్రతినిధి బృందం వచ్చే



నెల 2వతేదీన ఢిల్లీ వస్తున్నదని, వారు కలిసేందుకు అపాయింట్ మెంట్ ఇవ్వాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కోరగా, మంత్రి కుమారస్వామి సానుకూలంగా స్పందించారు.

## జీఎస్టీ బకాయిల చెల్లింపుకు చివరి గడువు

**ఖమ్మం, మహా :** వ్యాపారులు, సంస్థలు చెల్లించాల్సిన జీఎస్టీ బకాయిలను ఇంకా చెల్లించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని వాణిజ్య పన్నుల శాఖ హెచ్చరించింది. గత 201718, 2018 19, 201920 ఆర్థిక సంవత్సరాల్లో కొన్ని సంస్థలు జీఎస్టీ మొత్తాన్ని చెల్లించకుండా నిర్లక్ష్యం చేశాయని అధికారులు గుర్తించారు. అప్పటికీ చెల్లించనివారిపై పెడ్డీలు, జరిమానాలు, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. చివరి అవకాశం: బకాయిదారులు ఈ గడువు లోపు తమ బకాయిలను చెల్లించి, జరిమానాలు, చట్టపరమైన చర్యలను తప్పించుకోవాలని ప్రభుత్వం సూచించింది. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక వేదికలు అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వ్యాపారులు, సంస్థలు తమ భవిష్యత్తు ఇబ్బందులను తప్పించుకోవాలంటే, 2025 మార్చి 31 లోపు బకాయిలను చెల్లించాలని పన్ను శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

# రైతుల ఆక్రోశం
# కదిలివచ్చిన కాషాయ దండు

- ధరణి తలుపు మూసిన కాంగ్రెస్ పోరుబాట పట్టిన బీజేపీ
- ఖమ్మం ధర్నా చౌక్‌లో కిక్కిరిసిన బీజేపీ దీక్ష
- ఉమ్మడి జిల్లాల నుంచి 2000 మందికి పైగా రైతుల హాజరు
- నాలుగు గంటల పాటు కొనసాగిన సత్యాగ్రహ దీక్ష
- 'ఆరు గ్యారంటీలు' అమలు చేయకుంటే మంత్రుల ఇళ్ల ముట్టడే లక్ష్యం
- రైతుల్ని మోసం చేసిన కాంగ్రెస్.. మన్నించేది లేదు
- బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి హెచ్చరిక





**ఖమ్మం, మహా :** తెలంగాణ రైతాంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం నిష్క్రియంగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కేంద్రంలో "రైతు సత్యాగ్రహ దీక్ష" నిర్వహించింది. ఖమ్మం ధర్నా చౌక్‌లో వేలాదిగా రైతులు, బీజేపీ కార్యకర్తలు కిక్కిరిసిపోయి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, ఎన్నికల హామీలు అమలు చేయకపోతే మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని బీజేపీ నేతలు హెచ్చరించారు. ఈ రైతు సత్యాగ్రహ దీక్ష ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభం కాగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రైతుల సమస్యలను లెక్కచేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని భాజపా నేతలు హెచ్చరిస్తున్నారు. రుణమాఫీ, పెట్టుబడి సాయం, ధాన్యం కొనుగోలు వంటి అంశాల్లో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఎన్నికల ముందు లక్షల కోట్ల రుణమాఫీ హామీ ఇచ్చిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతులు అప్పుల ఊబిలో మునిగిపోతూ, బ్యాంకుల వద్ద తలవట్టుకుంటున్నా, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**"దేవుళ్ల ముందే హామీలు ఇచ్చి, ఇప్పుడు వెనక్కు తగ్గితే చూస్తూ ఊరుకోం!"**

తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నా, ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తోందని భాజపా నేతలు మండిపడ్డారు. ముఖ్యంగా ధరణి పోర్టల్ సమస్యలతో రైతులు భూముల నష్టపోతుండగా, ప్రభుత్వం స్పందించడంలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలు సమయానికి ప్రారంభించకపోవడం, మద్దతు ధర లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. "రైతులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటు. అన్ని దేవాలయాలు సాక్షిగా, ప్రజల ముందు హామీలు ఇచ్చి, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా చేతులెత్తేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు పాలన కొనసాగిస్తే భవిష్యత్తులో రైతులే వారికి తగిన గుణపాఠం చెబుతారు," అని భాజపా నేతలు తీవ్రస్థాయిలో విమర్శించారు.

**"ఇది ఆరంభం మాత్రమే… రైతుల పోరాటం ఇంకా ముందుంది"**

రైతుల హక్కుల కోసం భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని భాజపా నేతలు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకుంటే, మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్‌ను 2029 ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని బీజేపీ ప్రకటించింది. ఈ నిరసనలో భాజపా నేతలు ప్రభుత్వాన్ని నిలదీశారు. ధరణి సమస్యలను పరిష్కరించాలి, రుణమాఫీ వెంటనే అమలు చేయాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి, పంటలకు గిట్టుబాటు ధరను నిర్ధారించాలి, వరదల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.30,000 పరిహారం ఇవ్వాలి, పంటల బీమా పథకాన్ని పూర్తిగా అమలు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే భాజపా మరింత ఉద్ధృతమైన ఉద్యమాన్ని చేపడుతుందని నేతలు హెచ్చరించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో ఉన్న ఈ తరుణంలో, ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి రైతులను మరింత కష్టాల్లోకి నెడుతోందని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

**"రైతుల కోసం తుది పోరాటానికి భాజపా సిద్ధం"**

తెలంగాణ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై భాజపా రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఖమ్మం ధర్నా చౌక్‌లో జరిగిన "రైతు సత్యాగ్రహం" దీక్షతో ప్రారంభమైన ఈ ఉద్యమం, త్వరలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉద్ధృతం కానున్నట్లు భాజపా నేతలు ప్రకటించారు. రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు భాజపా పూర్తిస్థాయిలో సిద్ధమైందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, రైతుల సమస్యలు పరిష్కరించకుంటే భాజపా నేతలు మరింత ఆందోళనలు చేపడతామని, చివరికి మంత్రుల ఇళ్లను ముట్టడించేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నున్నా రవికుమార్, శ్యామ్ రాథోడ్ , చావా కిరణ్, చిలుకూరి రమేష్, ఏనుగుల వెంకటరెడ్డి, సీతారాం నాయక్, చిందల శ్రీనివాసరావు, జంపన్న సీతారామరాజు, ఓలా రాజు, బిక్షపతి, బాలు నాయక్ , శ్రీనివాస్ రెడ్డి, పసుమర్తి సతీష్, భూక్య వెంకన్న, ఎల్లారావు గౌడ్, నరికుల వెంకటేశ్వర్లు, వేణుగోపాల్ రెడ్డి, గుత్తా వెంకటేశ్వర్లు, కన్నె టి కోటయ్య, మోటూరి నాగేశ్వరరావు, పెరుమాళ్ళపల్లి విజయరాజు, మందడపు సుబ్బారావు, నల్లగట్ల ప్రవీణ్ కుమార్, వీరెల్లి లక్ష్మయ్య, కూచిపూడి వెంకటేశ్వర్లు, సుదర్శన్ మిశ్రా, పరిగెల మధుసూదన్ రావు, నల్లమోతు నాని , టి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు

- రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి
- ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్ గా ఉండేలా చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్




**ఖమ్మం, మహా :** ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్ లో ఉన్న సభ్యులు యాక్టివ్ గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు. ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు. రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్గించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్ గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్ కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా మత్స్య శాఖ అధికారి జి. శివ ప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ ఏ.డి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్.వి. ఆదిత్య, సంబంధిత ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

- దెందుకూరు సహకార సంఘం అభివృద్ధి లక్ష్యం
- సహకార సంఘం మహాజన సభలో దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ




**మధిర, మహా :** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతో పాటు సబ్సిడీ ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ.3,50,00,000/ రుణమాఫీ అయిందని తెలిపారు. సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు. సంఘం అభివృద్ధి లక్ష్యంగా సంఘం పాలకవర్గంతో పాటు సిబ్బంది పని చేస్తున్నారని అందుకు సంఘం లాభాల బాటలో ఉందని అన్నారు. ఈ సమావేశంలో ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు వెంకట కృష్ణ సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఏడుకొండలు, సంఘం సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు, ఏ ఎస్ ఎస్ ఇ సెక్రెటరీ అయితం శ్రీనివాసరావు, సంఘం డైరెక్టర్లు, సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## సిపిఐ(ఎం) డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్







**ముదిగొండ, మహా :** మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు ,జిల్లా కమిటీ సభ్యురాలు బండి పద్మ. అన్నారు. శాసనసభ సభ ఎన్నికల సందర్భంగా అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ముదిగొండ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా పోరు ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రూ 5 లక్షల కోట్ల రూపాయల అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్రంలో అమలు కానీ,హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.రూ 2 లక్షల రైతు రుణమాఫీ మోసపూరితంగా చేశారన్నారు.ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు నెలకు రూ 2500 ఇస్తామన్న హామీతోపాటు,ఆరు గ్యారంటీలకు బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించకుండా హామీలు ఎలా అమలు చేస్తారని వారు ప్రశ్నించారు.ఉపాధి హామీ పథకంతో సంబంధం లేకుండా అర్హత కలిగిన,ప్రతి మహిళకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలన్నారు.మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని,ఖమ్మలో మిర్చి బోర్డ్ ఏర్పాటు చేసి క్వింటా మిర్చికు రూ 25 వేలు ఇచ్చి గిట్టుబాటు ధర కల్పించాలని మడుపల్లి గోపాలరావు,బండి పద్మ డిమాండ్ చేశారు.యాసంగి సాగులో రైతులు మొక్కజొన్న పంటను నూర్పిడి చేసి,ఆరబోశారని,ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఇప్పటివరకు ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలన్నారు.అనంతరం సమస్యలతోకూడిన వినతపత్రాన్ని నాయబ్ తాహశీల్దార్ కె లక్ష్మికి అందజేశారు.ఈకార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,మండల నాయకులు వేల్పుల భద్రయ్య,మంకెన దామోదర్ టీఎస్ కళ్యాణ్,ఇరుకు నాగేశ్వరరావు,బట్టు రాజు, పయ్యావుల ప్రభావతి,పయ్యావుల పుల్లయ్య, మందరపు పద్మావతి,మందరపు వెంకన్న,కోలేటి ఉపేందర్,అరుణ, కొండమీది రఘుపతి,మేడా నారాయణ,కందుల భాస్కర్ రావు,కట్టకూరి ఉపేందర్,వినుకొండ రాణి,చావగాని మాధవరావు, మెట్టెల సతీష్,బుర్రా ధర్మయ్య,కాంచాని లింగయ్య పుచ్చకాయల రమేష్,తోటకూరి పాపారావు,బండి శేఖర్,తోటకూరి వెంకటి,వేల్పుల లక్ష్మణ్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### అశ్వారావుపేట నియోజకవర్గంలో

# భద్రతా వ్యవస్థ పటిష్టతకు వినతి



**ఖమ్మం , మహా :** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని ,రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలను మరింత బలోపేతం చేసేందుకు ఐదు మండలాలను కలిపి డీ ఏస్ పి కార్యాలయం ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు చెందిన సి ఐ కార్యాలయం యథాతథంగా కొనసాగించాలనీ, అలాగే చంద్రుగొండ, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో కొత్తగా సి ఐ కార్యాలయం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఈ ప్రతిపాదన నియోజకవర్గంలోని ప్రజల అవసరాలను తీర్చేందుకు, భద్రతా వ్యవస్థను మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సత్తుపల్లి అభివృద్ధికి కీలక అడుగు

## ముఖ్యమంత్రి వద్ద ఎమ్మెల్యే మట్టా రాగమయి వినతి



**ఖమ్మం, మహా :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో మరో ముందడుగు పడింది. సత్తుపల్లి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కని హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా మారిన 11 KV విద్యుత్ వైర్ల అంశాన్ని ప్రస్తావించారు. ఇళ్ల మధ్యగా ఈ విద్యుత్ తీగలు వెళ్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సమస్యను పరిష్కరించేందుకు రూ. 2.80 కోట్ల అంచనాను ప్రభుత్వానికి సమర్పించారు. తక్షణమే చర్యలు తీసుకొని ప్రజలకు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాక, నియోజకవర్గంలోని మౌలిక వసతుల అభివృద్ధి, రోడ్లు, నీరు, విద్య, వైద్య రంగాల్లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రికి వివరించారు. ప్రస్తుత ప్రభుత్వ సహాయంతో వీటిని త్వరితగతిన పరిష్కరించాలని, సత్తుపల్లిని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశం సత్తుపల్లి ప్రజలకు భరోసా కలిగించిందని, త్వరలోనే నియోజకవర్గానికి మెరుగైన మార్పులు రాబోతున్నాయని ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు.

# పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల చెక్కు అందజేత

**నేలకొండపల్లి, మహా :** మండలం లోని మండ్రాజుపల్లి గ్రామానికి చెవుల తిరపతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె ప్రతి నెల రూ.699 చొప్పున 33 నెలలు పాటు పోస్టల్ లో ప్రీమియం చెల్లించారు. ఆమె మొత్తం రూ.23 వేల వరకు చెల్లించారు. ఆమె మృతి చెందటంతో పోస్టల్ ఇన్సూరెన్స్ రూ.1.23 లక్షల విలువైన చెక్కు ను శుక్రవారం మృతురాలి భర్త చెవుల శ్రీను కు తపాలా శాఖ ఇన్స్పెక్టర్ పదాల శ్రీనివాస్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోస్టల్ ఇన్సూరెన్స్ వలన అనేక ప్రయోజనాలు ఉన్నట్లు పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో యంఉల నాగేశ్వరరావు, లక్ష్మణరావు, మండ్రాజుపల్లి పోస్ట్మాస్టర్ అనూష, తిరుమలాపురం పోస్ట్మాస్టర్ సుచిత, గ్రామస్తులు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోనే ఆదర్శ సొసైటీ గా నిలిపేందుకు సహకరించాలి

## పైనంపల్లి సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు

**నేలకొండపల్లి, మహా :** జిల్లాలోనే పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను ఆదర్శ సొసైటీ గా తీర్చిదిద్దేందుకు రైతులంతా సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం సొసైటీ కార్యాలయం లో సంఘం సర్వసభ్య సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతుల అభ్యున్నతి కోసం సంఘం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంట ను విక్రయించుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కోసం గొర్రెలు, గేదెలతో పాటు ఇతరత్రా వ్యాపారాల కోసం రుణాలు మంజూరు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధిలో దూసుకుపోయేందుకు సహకరిస్తున్న రైతులు, సిబ్బందికి, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, వెంకట్రామయ్య, బాలాజీ, సామేల్, నాగేశ్వరరావు, భాస్కర్రెడ్డి, గండు శ్రీను, సీఈవో జగదీష్, సిబ్బంది రాంబాబు, ప్రవీణ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ పరపతి సంఘాల ద్వారానే రైతుల అభివృద్ధి



**కామేపల్లి, మహా:** గ్రామాలలో రైతులు అభివృద్ధి చెందాలి అంటే వ్యవసాయ పరపతి సంఘాల ద్వారానే అభివృద్ధి జరుగుతుందని కామేపల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో గల సొసైటీ కార్యాలయంలో రైతుల వార్షిక మహాసభ నిర్వహించారు, ఈ సభలో రైతులకు ఈ ఏడాది రుణమాఫీ తో పాటు నూతన రుణాలు అంశాలపై చర్చించారు,తదుపరి మరణించిన రైతులకు వారసత్వంగా వారి కుటుంబీకులకు నూతన సభ్యత్వం కల్పించారు రైతులకు పరిపతి సంఘాల ద్వారానే మేలు చేకూరుతుందని తెలిపారు,సంఘం ద్వారా వ్యవసాయ దాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు ద్వారా రైతులను అభివృద్ధి పథంలో నడిపించడమే సంఘ లక్ష్యంగా ముందుకు సాగుతుందని సూచించారు,రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎరువులను అందించడమే బాధ్యతగా ముందుకు సాగిందని తెలిపారు,నూతనంగా సభ్యత్వం తీసుకోవాల్సిన రైతులు స్థానిక సంఘ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు,ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి గాదె నాగయ్య సొసైటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి జీపీకి

# వీధి దీపాల వితరణ

## వితరణ చేసిన మేదరి టోనీ



**కారేపల్లి, మహా :** సింగరేణి గ్రామ పంచాయతీలో నూతనంగా ఏర్పాటు చేసిన వీధి స్తంభాలకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాప్(టోనీ) వీధి లైట్లను వితరణ చేశారు. శుక్రవారం రూ.10 వేల విలువైన వీధి దీపాలు, విద్యుత్ పరికరాలను కార్యదర్శి బి.నిరంజన్ కు అందజేశారు. ఈసందర్భంగా టోనీ మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలోని ఏ ఒక్కరు ఇబ్బందులు పడకూడదని కులమతాలకు అతీతంగా వివిధ రూపాలలో ఆర్థిక సాయం చేస్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో విద్యుత్ సమస్యలపై వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకరావటంతో ఆయన స్పందించి మందులవాడ, భరత్నగర్ కాలనీలు, సింగరేణి గ్రామంలో విద్యుత్ స్తంభాలు వేయించారన్నారు. గ్రామంలో మౌళిక వసతుల కల్పనకు ఎమ్మెల్యే సహకారంతో కృషి చేస్తానన్నారు.

## జాతీయ ఆరోగ్య మిషన్ పోస్టులకు

# ఏప్రిల్ 4లోగా దరఖాస్తు

**ఖమ్మం, మహా :** ఖమ్మం జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ విభాగంలో తాత్కాలిక అవుట్సోర్సింగ్ విధానంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 4లోగా దరఖాస్తు సమర్పించాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి వెల్లడించారు. 18 నుంచి 44 ఏళ్ల మధ్య వయస్సు గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం, జోన్4 పరిధిలో సపోర్ట్ ఇంజనీర్గా మూడు పోస్టులు భర్తీ చేయనున్నారు. బీటెక్ (సీఎస్సీ, ఐటీ, ఈసీఈ) లేదా ఎంసీఏ పూర్తి చేసిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే, కనీసం నాలుగేళ్ల అనుభవం కలిగి ఉండాలి. ఈ పోస్టులకు బీసీఏ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు అర్హులు. అదేవిధంగా, సైకియాట్రిస్ట్ పోస్టును మల్టీజోన్1 పరిధిలో భర్తీ చేయనున్నారు. ఎం.డి (సైకియాట్రీ) లేదా సైకియాట్రీలో సమానమైన డిగ్రీ పూర్తిచేసి, కనీసం రెండేళ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ప్రక్రియ ఆన్లైన్లో ప్రారంభమవుతుంది. అభ్యర్థులు తమ వివరాలను ఆన్లైన్లో సమర్పించిన అనంతరం, పూర్తిగా నింపిన ఆఫ్లైన్ దరఖాస్తును సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలతో కలిపి జిల్లా కలెక్టరేట్లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో ఏప్రిల్ 4లోగా సమర్పించాల్సి ఉంటుంది. ఈ నియామక ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాలు తెలుసుకోవాలంటే https://khammam.telangana.gov.in/ వెబ్సైట్ను సందర్శించాలని సూచించారు.


# జిల్లాలోనే ఆదర్శ సొసైటీ గా నిలిపేందుకు సహకరించాలి

## పైనంపల్లి సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు



**నేలకొండపల్లి, మహా :** జిల్లాలోనే పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ను ఆదర్శ సొసైటీ గా తీర్చిదిద్దేందుకు రైతులంతా సహకరించాలని సొసైటీ అధ్యక్షుడు నాగుబండి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం సొసైటీ కార్యాలయం లో సంఘం సర్వసభ్య సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... రైతుల అభ్యున్నతి కోసం సంఘం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంట ను విక్రయించుకునేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులు కోసం గొర్రెలు, గేదెలతో పాటు ఇతరత్రా వ్యాపారాల కోసం రుణాలు మంజూరు, రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంఘం అభివృద్ధిలో దూసుకుపోయేందుకు సహకరిస్తున్న రైతులు, సిబ్బందికి, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు శ్రీను, డైరెక్టర్లు విజయభాస్కర్, వెంకట్రామయ్య, బాలాజీ, సామేల్, నాగేశ్వరరావు, భాస్కర్రెడ్డి, గండు శ్రీను, సీఈవో జగదీష్, సిబ్బంది రాంబాబు, ప్రవీణ్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సైదులు నాయక్ కుటుంబాన్ని
# పరామర్శించిన టీపీటీఎఫ్ బాధ్యులు




**కూసుమంచి, మహా :** టీపీటీఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి టీ. వెంగళ్ రావు తండ్రి సైదులు నాయక్ దశదినకర్మ సందర్భం గా వారి స్వగ్రామం తుమ్మలతండాకు టీపీటీఎఫ్ బాధ్యులు వెల్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాడ సంతాపం తెలిపి సానుభూతిని తెలియజేశారు. టీపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి మాట్లాడుతూ వెంగళరావు ఎక్కడో మారుమూల గిరిజన తండాలో పుట్టి ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈరోజు ఇంత ఉన్నత పదవీలోకి రావటం గొప్ప విషయం అని అన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం విద్యాకమిషన్ ద్వారా గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలను మూసివేసి పేదవారికి విద్యను దూరం చేయాలని ప్రయత్నం చేయడము చాలా దుర్మార్గమైన చర్య అని వెంటనే ప్రభుత్వం తన ఆలోచనలను విరమించి ప్రతి గిరిజన తండలో,ప్రతి గూడెంలో ప్రతి ఊరిలో ప్రభుత్వ పాఠశాలలను కొనసాగిచాలని వాటికీ కావలసిన మౌలిక వనరులు సమకూర్చి ప్రతి పేద పిల్లల వాడికి నాణ్యమైన విద్యను వారి స్వగ్రామాలలోనే అందించేలా ప్రభుత్వం ముందుకు పోవాలని లేనియెడల టీపీటీఎఫ్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. రాష్ట్రకార్యదర్శి ఎస్.విజయ్ మాట్లాడుతు ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటనె విదుదల చేయాలని,రిటైర్మెంట్ అయినా ఉద్యోగాల ఆర్థిక పరమయిన బిల్లులు వెంటనే విడిదల చేయాలి అని డిమాండ్ చెయ్యడం జరిగింది.ఈకార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర మాజి ప్రధాన కార్యదర్శి పి నాగిరెడ్డి,జిల్లా అద్యక్షులు ఎ వి నాగేశ్వరరావు , రాష్ట్ర కౌన్సిలర్లు, జిల్లా కమిటీబాధ్యులు, వివిధ మండలశాఖ బాధ్యులు పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమాన్ని టీపీటీఎఫ్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి జె.భద్రు, తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ ఉద్యోగుల అనుభవాలను
# యువ ఉద్యోగులకు అందించాలి

- నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి.. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్







**ఖమ్మం, మహా :** సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు. మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్ గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్ అండ్ బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్ గా పని చేస్తున్న పి. రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్ గా పని చేస్తున్న సిహెచ్.రాధ పదవి విరమణ పొందుతున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్ పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ కూలిన ఘటనలో
# ముగిసిన ఆపరేషన్

- 40 గంటలు శ్రమించిన ఎన్ డి ఆర్ ఎఫ్, సింగరేణి, ఐటీసీ రెస్క్యూ బృందాలు
- ప్రాణాలతో బయటపడి మృతిచెందిన కామేష్
- శిదిలాల క్రిందే మరణించిన ఉపేందర్



**మహా, భద్రాచలం :** భద్రాచలం పట్టణంలో ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న జి ప్లస్ ఫైవ్ భవనం కుప్పకూలిన ఘటనలో మృతులు సంఖ్య రెండుకు చేరింది. బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భవనం ఒక్క సారిగా కుప్పకూలిపోగా 10 గంటలు నిరంతరంగా శ్రమించిన రెస్క్యూ బృందాలు మేస్త్రి కామేష్ ను ప్రాణాలతో బయటకు తీయగలిగారు. కానీ కామేష్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అనంతరం 40 గంటల తర్వాత మరో మేస్త్రి ఉపేందర్ మృతదేహాన్ని శిదిలాలను తొలిగించి వెలికి తీశారు. దీంతో భవనం కూలిన ఘటనలో ఇద్దరు మృతి చెందిన వారి సంఖ్య రెండుకు చేరింది. ప్రత్యక్ష సాక్షులు, ఇంటి యజమానులు సమాచారం మేరకు బిల్డింగ్ కూలిన సమయంలో ఇద్దరే పని చేస్తున్నారని తెలవడంతో ఆపరేషన్ ముగిసినట్లే. అయితే ఇంకా ఎవరైనా ఉండి ఉంటారా... అనే కోణంలో ఇంకా రెస్క్యూ బృందాలు శిదిలాలను పూర్తిగా తొలిగిస్తున్నారు. ఇప్పటికే అక్రమంగా బిల్డింగ్ నిర్మిస్తున్న ఇంటి యజమాని శ్రీపతి శ్రీనివాస్, అతని భార్య పోలీసులకు లొంగిపోయారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్ పి రోహిత్ రాజు తక్షణ చర్యలు చేపట్టడంతో ఈ ఆపరేషన్ త్వరగా ముగిసింది. కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలని పలు రాజకీయ పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కుటుంబ సభ్యుల రోధనలు చూపరులకు కన్నీరు తెప్పిస్తుంది.

# ఉద్రిక్తత నడుమ పోస్టుమార్టం

- భాదిత కుటుంబాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, ఆర్ డి ఓ
- మృతుల కుటుంబాలకు బాసటగా నిలిచిన సిపిఎం, బి ఆర్ ఎస్, సీఐటీయూ



**మహా, భద్రాచలం :** భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న జి ప్లస్ ఫైవ్ అంతస్థుల భవనం కూలిన ఘటనలో ఉపేందర్, కామేష్ అనే ఇద్దరు తాపీ మేస్త్రిలు మరణించారు.తమకు న్యాయం చేయాలని కోరుతూ కుటుంబ సభ్యులు పోస్టామార్టం ను అడ్డుకున్నారు. తమకు న్యాయం జరిగే వరకూ పోస్టుమార్టం నిర్వహించడానికి వీలు లేదంటూ పోస్టుమార్టం గది వద్ద బైటాయించడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులకు సిపిఎం, సీఐటీయూ, బి ఆర్ ఎస్ నాయకులు బాసటగా నిలిచి ఐదు గంటలు ఆందోళన చేపట్టారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆర్ డి ఓ దామోదర్ సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులు, రాజకీయ పార్టీ నాయకులతో మాట్లాడి ఒకొక్క కుటుంబానికి రు. 10 లక్షలు ఆర్థిక సహాయంతో పాటు ఇందిరమ్మ ఇల్లు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడంతో పోస్టుమార్టం నిర్వహించడానికి అంగీకరించారు. దహన సంస్కారాల కొరకు లక్ష రూపాయలు తక్షణ సహాయం అందజేశారు.

## ముత్తారం సీతారామ కళ్యాణముకు
## కలెక్టర్కు ఆహ్వానం



**ముదిగొండ మహా :** మండలపరిధిలో ముత్తారంలో సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఏప్రిల్ 6న శ్రీరామనవమి పండగ పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే సీతారామ కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని శుక్రవారం ఖమ్మంలో జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ను దేవస్థానం కమిటీ చైర్మన్ తుళ్లూరు జీవనబాబు కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,లాయర్ పణితి పాపారావు,మల్లెల అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ముందు రైతు సత్యాగ్రహ కార్యక్రమం లో పాల్గొన్న

### చింతకాని బిజెపి నాయకులు



**చింతకాని, మహా :** తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి , బీజేపీ కిసాన్ మోర్చా కొండపెల్లి శ్రీధరెడ్డి, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరావు పిలుపు మేరకు శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ వద్ద రైతు సత్యాగ్రహ కార్యక్రమాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చింతకాని బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుకు సంబంధించిన ప్రధాన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని నాయకులన్నారు. రైతు బీమా పథకాన్ని సమగ్రంగా అమలు చేయాలి, 2లక్షలు రూపాయల రుణమాఫీ హామీని సంపూర్ణంగా అమలు చేయాలి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను అమలు చేయాలి, తెలంగాణలో పసలు బీమా పథకాన్ని అమలు చేయాలని, కౌలు రైతులకు 12000 రూపాయలు ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్స్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు కొండా గోపి, అనగాని రామారావు, కొరిపెల్లి శ్రీను, చెన్నూరు నాగచారి, గోదా మంగయ్య, కొండా వెంకన్న,చింతల తాతరావు, చింతల కృష్ణా, దేశాన్ని గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**ముదిగొండ, మహా :** మండలపరిధిలో కమలాపురం గ్రామానికి చెందిన పోతురాజు శ్రావణి,గడ్డం ఉపేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్)కు దరఖాస్తు చేసుకోగా మధిర శాసనసభ్యులు,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన రూ 48 వేల విలువైన చెక్కులను బాధితులు శ్రావణి(18 వేలు,),ఉపేందర్ (30 వేలు) లకు,శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో అందజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆత్మడైరెక్టర్స్ వల్లూరి భద్రారెడ్డి, పందిరి అంజయ్య,



మాజీ ఎంపీటీసీ దేవరపల్లి ఆదినారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరికంటి రామయ్య,మట్టా బాబురామిరెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ అవసాని వెంకన్న,నాయకులు నూక వీరమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కైకొండగూడెంలో ఇఫ్తార్ విందు



**ఖమ్మం అర్బన్, మహా :** ఖమ్మం జిల్లా కైకొండగూడెం గ్రామంలోని మసీదులో నూర్ భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ రహీమ్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఆయన మనవడు అర్మాన్ జనిత్ చేతుల మీదుగా విందును అందించారు. ఈ సందర్భంగా షేక్ రహీమ్ మాట్లాడుతూ, ప్రతి రంజాన్ మాసంలో అల్లాహ్ కృపతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని తెలిపారు. ముస్లిం సోదరులు ఇస్లాం ధర్మాన్ని పాటిస్తూ, ఉపవాస విధిని సక్రమంగా నిర్వహిస్తూ, అల్లాహ్ మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మజీద్ ఇమామ్ షేక్ సయ్యద్, మౌజం, షేక్ సైదులు, దస్తగిరి, కాజామియా, అన్వర్, ఖాదర్, మీరా, రషీద్, లాలు, షకీల్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, ఇమామ్ సయ్యద్, షేక్ రహీమ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి వసతి కల్పించాలని మిషన్ భగీరథ కార్యాలయ ముట్టడి




**మహా :** మండల పరిధిలోని సీఎస్పీ బస్తీ రాజీవ్‌నగర్ కాలనీలో గల గుడిసె వాసులకు తాగునీటి వసతి కల్పించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం మిషన్ భగీరథ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు అబ్దుల్ నబీ, మండల నాయకులు ఆలేటి కిరణ్ లో మాట్లాడుతూ.. గుడిసె వాసులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గత నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపట్టినప్పటికీ అధికారులు, ఎమ్మెల్యే స్పందించకపోవడం దారుణమన్నారు.

# పంట ఉత్పత్తిలో వలసకూలీ

**■ మిర్చి కోయడంలో వారు నేర్పరులు.. కూలీల కొరతతో పంటను వదిలేసిన ఘటనలు అనేకం**
**ఇక్కడి అభివృద్ధిలో వారి పాత్రను గౌరవిద్దాం**





**భద్రాద్రి కొత్తగూడెం, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి ఉత్పత్తి అవుతున్న లక్షలాది టన్నుల మిర్చి పంట ఎగుమతుల ప్రక్రియలో వలస కూలీల పాత్ర మరవలేనిది. జిల్లాలో రికార్డు స్థాయిలో వేలాదిమంది కూలీలు మిర్చి పంటను కోసేందుకు రెండు నెలల క్రితం ఇక్కడకు వచ్చి మిర్చి కోతలలో నిమగ్నమయ్యారు. ముఖ్యంగా మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి మిర్చి కోతలు మొదలయ్యేనాటికి వేలాది మంది వలస కూలీలు జిల్లాకు వచ్చి మిర్చి పంటను కోస్తుంటారు.

**జిల్లాలో మిర్చి కోత కాలంలో వలస కూలీల సందడి:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రికార్డు స్థాయిలో లక్ష ఎకరాల వరకు రైతులు మిర్చి పంటను సాగు చేస్తున్నట్లు గణాంకాలు చెపుతున్నాయి. మిర్చిపంట సాగుచే యడం జూదంలాంటిదేనని రైతులు చెపుతుంటారు . పెట్టుబడి ఎక్కువగా పెట్టాల్సి రావడం , నీటివసతి ఉంటేనే పంటను సాగుచేసేందుకు అవకాశం ఉండడం , వైరస్ లాంటి అతి ప్రమాదకరమైన చీడపీడలు పంట నాశిస్తే, పంటమొత్తం నాశనమై పోయి రైతుకు తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదమున్నందున , మిర్చిపంటను రైతులు భయంభయంగానే సాగు చేస్తారు. గత వ్యవసాయ సీజన్లలో పంట సమృద్ధిగా పండినప్పటికీ, కూలీల కొరతతో పంటను చేలమీదే వదిలేసిన సంఘటనలనేకం . రెండేళ్ల కింద జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మిర్చిపంటను సాగుచేసిన రైతులు, స్వల్ప సంఖ్యలో వలసకూలీల లభ్యత ఉన్నప్పటికీ స్థానికంగా కూలీల కొరతతోను , మిర్చికి మార్కెట్లో గిట్టు బాటు ధర లేకపోవడంతోను మిర్చిని కోయకుండా చేలోనే వదిలేసిన సంఘటనలు అనేకం . స్థానికంగా ఉన్న కూలీలు సరిపోకపోవడంతో పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్ , మహారాష్ట్ర , ఒరిస్సాలకు చెందిన వలసకూలీలకు ఆ సమయంలో అక్కడ కూలీపనులు దొరక్కపోవడంతో అక్కడినుండి కూలీలను ఇక్కడకు రప్పించిన రైతులు వారికి పొలంవద్దనే విద్యుత్తు , నీరు , వసతి సౌకర్యం కల్పించి మిర్చి పంటను కోయిస్తుంటారు . ఇక్కడకు వచ్చిన వలసకూలీలు సుమారు రెండు నెలల పాటు పనులు చేసుకుని తమ తమ ప్రాంతాలకు తిరిగి వెళ్లిపోతుంటారు.

**మిర్చి కోయడంలో వారు నేర్పరులు :**

మిర్చి కోయడంలో వారు నేర్పరులు. వలస కూలీలు పొలాలవద్దనే మకాం ఉండడంతో వారు వేకువ ఝామునే మిర్చి కోతను మొదలు పెడతారు. మధ్యాహ్నం వరకు వాతావరణం చల్లగా ఉండడంతో ఉత్సాహంగా కోస్తారు. అనంతరం కొంత సమయం విశ్రాంతి తీసుకుని చల్లబడ్డ తరువాత సాయంత్రం తిరిగి కోత మొదలు పెడతారు. కిలోల లెక్కన కూలి కనుక రైతుకు కూడా ఇబ్బంది ఏమీ ఉండదు. కూలీ ఒప్పుకున్నరైతు పంట కోయడం పూర్తిగా అయిపోయిన తరువాతనే వలస కూలీలు వేరే రైతు చేలోకి అడుగు పెడతారు. దీంతో రైతుకు పెద్ద కష్టం లేకుండానే, పంట దిగుబడి ఇంటికి చేరుతుంది. వలస కూలీలు లేకపోతే రైతుల కష్టం చెప్పనలవి కాదని, స్థానికంగా ఉన్న కూలీల కోసం తెల్లవారుఝామునే వెతుక్కోవాలి, స్థానికంగా కూలీలు దొరకని పక్షంలో, చుట్టుపక్కల గ్రామాల్లో వెతుకులాట తప్పదని, ఒకవేళ దొరికినపప్పటికీ, వారిని నిత్యం వారి ప్రాంతాలనుండి వాహనాలు ద్వారా తరలించాలి, వారికి నిత్యం వసతి సౌకర్యం ఏర్పాటు చేయాలి. ఇలా రైతు కొంత శ్రమపడక తప్పని పరిస్థితి. కానీ వలస కూలీలు పొలం వద్దనే మకాం ఉండడం వలన రైతుకు చాలా వరకు శ్రమ తప్పుతుందని రైతులు వివరించారు. ఇది కాక స్థానికంగా ఉన్న కూలీలు, చెట్టు కాయలు పూర్తిగా కోయకుండా కొంత పంటను చెట్టుకే వదిలేస్తారని, కానీ వలస కూలీలు అలా కాకుండా,చెట్టుకున్న మొత్తం కాయలను కోసి రైతు ఇబ్బంది పడకుండా కోతలు పూర్తి చేస్తారని రైతులు తెలిపారు. వారికి పంటపొలమే ప్రపంచం. వారికి పనిచేయడం తప్ప వేరే ప్రపంచం తెలియదంటే అతిశయోక్తి కాదు. కొన్నేళ్ల క్రితం ప్రపంచాన్ని కరోనా వణికిస్తున్న తరుణంలో పొట్టకూటికోసం వేలాది కిలోమీటర్లు దూరం ప్రయాణించి తాము, పొట్ట పోసుకోవడంతోపాటు, ఇక్కడ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషిస్తున్నామన్న సంగతి కూలీలకు తెలియదు. వారికి తెలిసిందల్లా కేవలం కష్టపడి పనిచేయడమే. అలా తాము మిర్చి కోతకు వందలాది కిలోమీటర్లు ప్రయాణించి తమ ప్రాంతం కాని ప్రాంతంలో కూలి పనులకు సిద్ధపడి వచ్చిన సందర్భంలో, కరోనా మహమ్మారి ప్రపంచాన్ని భయపెట్టిన సందర్భంలో కరోనా వ్యాప్తి చెందుతుందనే, కారణంగా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాలని నిబంధన విధించడంతో పాటు, రవాణా వాహనాల రాకపోకలు సైతం నిషేధించడంతో, దిక్కు తోచనినే పరిస్థితుల్లో, వలస కూలీలు వేలు లక్షల కొద్ది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఇరుక్కుపోయారు. అప్పుడు కానీ ప్రభుత్వానికి వలస కూలీల ఉనికి తెలుసి రాలేదు. రాష్ట్రంలో ఎంతమంది వలస కూలీలు ఉన్నారు? వారికి ప్రభుత్వ పరంగా అందించాల్సిన సౌకర్యాల గురించి ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ సందర్భంగా మాత్రమే వలస కూలీల ఉనికి దేశవ్యాప్తంగా, అలాగే ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. నెలలు తరబడి తమ ప్రాంతాన్ని వదిలిపెట్టి కేవలం పొట్టకూటి కోసం వందల వేల కిలోమీటర్లు ప్రయాణించి పొట్ట పోసుకుంటున్న సందర్భంలో ఎక్కడి వారు అక్కడే ఉండిపోవాలని నిబంధన వలస కూలీలకు గుబులు తెప్పించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కరోనా మహమ్మారి విజృంభణ గురించి పలువురు చెప్పుకుంటున్న సందర్భంలో, తాము తమ ఇంటికి చేరుదామా.? లేకపోతే ఇక్కడే చనిపోతామా.? అనే సందిగ్ధంలో ప్రాణాలకు తెగించి కాలినడకన వందల వేల కిలోమీటర్లు ప్రయాణిస్తూ తమ నెలవలకు చేరుకునే సందర్భంలో, స్థానిక మీడియానే కాకుండా ప్రపంచ మీడియా దృష్టిని కూడా ఆకర్షించింది. పుట్టిన ఊరు మీద మమకారం వందల కిలోమీటర్ల ప్రయాణాన్ని అధిగమించింది. వందలాది వేలాదిమంది వలస కూలీలు కాలినడకన వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి మార్గమధ్యంలో ఎంతో మంది చనిపోతున్నా సరే లెక్కచేయకుండా స్వస్థలాలకు చేరాలనే తలంపుతో వారి ప్రయాణం ప్రపంచ మీడియానే కదిలించివేసింది. వలస కూలీలకు భత్యం సరఫరా చేసే విషయంలో, లెక్కల విషయానికి వచ్చేవరకల్లా, రాష్ట్రంలో అసలు ఎంతమంది వలస కూలీలు పొట్ట పోసుకుంటున్నారే విషయం తెలుగులోకి వచ్చింది. ఈ నేపథ్యంలో ఒక భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని సుమారు 50వేల మంది వరకు వలస కూలీలు ఉన్నారనే విషయం వెలుగు చూడడంతో వలస కూలీల విషయం ప్రస్తావనకు వచ్చింది.

మహా పత్రిక
ANN తెలుగు

# దయాకర్ రెడ్డిని కలిసిన కూసుమంచి జర్నలిస్ట్ బృందం

**ప్రెస్ క్లబ్ నూతన కమిటీకి అభినందనలు తెలిపిన దయాకర్ రెడ్డి**



**కూసుమంచి , మహా :** రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబందాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ని కూసుమంచి మండల జర్నలిస్ట్ కమిటీ బృందం శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ అధ్యక్షులు పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బృందం మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇండ్ల గురించి చర్చించారు. అలాగే నకిలీ విలేకర్ల పై చర్యలు తీసుకునే విషయంపై "వర్కింగ్ జర్నలిస్ట్" పేరుతో లోగోను అవిష్కరించడం జరిగిందని దయాకర్ రెడ్డి కి తెలియజేశారు. ఫీల్డ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి మోటార్ సైకిల్ కి "వర్కింగ్ జర్నలిస్ట్" స్టిక్కర్ ను అతికించడం జరుగుతుందని వివరించారు. తద్వారా ప్రెస్ స్టిక్కర్ తో తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేస్తే నకిలి విలేకర్లను గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుందని దయాకర్ రెడ్డి కి వివరించారు. దీంతో స్పందించిన దయాకర్ రెడ్డి మాట్లాడుతూ కొత్త కమిటీ తీసుకున్న నిర్ణయం చాలా బాగుందని కొనియాడారు. ఈ పాలసీని అన్ని మండలాల్లో అమలు చేస్తే బాగుంటుందన్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య మాట్లాడుతూ మండలం లో ప్రస్తుతం జర్నలిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న వారందరి తో కలిసి మండల కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, కూసుమంచి లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసుకున్నామని దాని ప్రారంభోత్సవానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని ముఖ్య అతిధిగా రావాలని కోరగా... వెంటనే తుంబూరు దయాకర్ రెడ్డి స్పందిస్తూ.... నూతన కమిటీ కి అభినందనలు తెలిపి, త్వరలో ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవానికి సంబంధించిన వివరాలను తెలుపుతానని, ప్రారంబోత్సవ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే మీరు మంచి కథనాలను ప్రజలకు అందించాలని కోరారు. అనంతరం దయాకర్ రెడ్డి జర్నలిస్టులంతా కలిసి శాలువాతో సన్మానం చేశారు.ఈ సమావేశం లో పాల్గొన్న జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య, సంఘం ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకయ్య, కార్యదర్శులు గౌరవ అధ్యక్షుడు సారబుడ్ల గోవిందా రెడ్డి, గౌరవ సలహాదారులు పందిరి వెంకట్ రెడ్డి, వేముల జనార్ధన్ రావు, కోశాధికారి గరిణి నాగేశ్వరరావు, కార్యదర్శి జల్లెపల్లి వెంకటేశ్వర్లు, మెడవరపు రాంబ్రహ్మం, సహాయ కార్యదర్శి ఇరుగు శ్రీనివాస్, కొలికపొంగు సతీష్, ప్రచార కార్యదర్శి కొండా శ్రీనివాస్ రావు, పోశం నాగార్జున, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొమ్ము వెంకటేష్, భూక్యా రాజేష్,సభ్యులు మాతంగి బార్గవ్, రాయబారపు రమేష్, మాజీ సర్పంచ్ వెంకట్ నాయక్, నూర్ బాషా దూదేకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోందు మీయా తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాలో 41 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు

**ఖమ్మం మహా :** తెలంగాణలో వేసవి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌కి చేరాయి. ఖమ్మం జిల్లా ఖనాపురం, ముడిగొండ, మధిర తదితర ప్రాంతాల్లో 41.3 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఖమ్మం జిల్లాలో మండిపోతున్న ఎండలు తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ విడుదల చేసిన తాజా వాతావరణ వివరాల ప్రకారం, ఖమ్మం (అర్బన్) ఖనాపురం పీఎస్‌లో 41.3 డిగ్రీలు, ముడిగొండలో 41.3 డిగ్రీలు, మధిర లో 41 డిగ్రీలు, రఘునాథ పాలెం, కమ్మేపల్లిలోనూ 41 డిగ్రీల కన్నా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదైన ప్రాంతాల్లో ప్రజలు అగ్ని ప్రమాదాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయటకు వెళ్లకుండా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. ఒంటిమిట్టగా ఉండే వృద్ధులు, చిన్నారులు మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది.

# మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

- విందులో దయాకర్ రెడ్డి, తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు
- 500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు





**కూసుమంచి, మహా :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు, ఖమ్మం క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్ఆర్ బ్రదర్స్ పంక్షన్ హాల్ లో కూసుమంచి మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు శుక్రవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్ఐ నాగరాజు తో కలిసి హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో మండలంలోని సుమారు 500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ--- ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండీ.అహ్మద్ అలీ, ఎండీ హాఫీజుద్దిన్, మత పెద్దలు పాల్గొనగా, జొన్నలగడ్డ రవికుమార్, జూకురి గోపాల్ రావు, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, మంకెన వాసు, రమేష్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య, బారీ వీరభద్రం, వడ్తియా సెట్రామ్ నాయక్, జీవన్ రెడ్డి, చాట్ల పరుశురాం, కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు హాజరైయ్యారు.

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ముస్లింలు





**మధిర, మహా :** ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ మధిర వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా శుక్రవారం మధిర జామియా మస్జిద్ నందు జుమాతుల్ విదా రోజున ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి మస్జిద్ కు హాజరై తమ నిరసనను వ్యక్తపరిచినారు. కేంద్ర ప్రభుత్వము ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని దీనిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని దీనిని ప్రభుత్వం ఉపసంహరించే వరకు పోరాడుతామని ఇది ముస్లిం సమాజానికి వ్యతిరేకమైన బిల్లని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్), ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, ముస్లిం పెద్దలు జనాబ్ సయ్యద్ రషీద్ సాబ్, జనాబ్ షేక్ సొందు సాబ్, జనాబ్ షేక్ వాలే బాజీ గారు, జనాబ్ సయ్యద్ మక్బూల్ జానీ, జనాబ్ షేక్ రబ్బాని, జనాబ్ షేక్ వలి, జనాబ్ షేక్ మహబూబ్ సుభాని, జనాబ్ సయ్యద్ అజీముద్దీన్ గారు, జనాబ్ సయ్యద్ బుడన్ పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో సంక్షిప్త వార్తలు

**ఖమ్మం నగరంలో చలివేంద్రాల ఏర్పాటు**

**ఖమ్మం, మహా :** వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, ఖమ్మం నగరంలోని ప్రజలు ఎండ తాపం నుంచి ఉపశమనం పొందేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు నగర పాలక సంస్థ అధికారులు వెల్లడించారు. ప్రధాన కూడళ్ల వద్ద, బస్టాండ్, మార్కెట్ ప్రాంతాల్లో, ప్రభుత్వ కార్యాలయాల సమీపాల్లో చల్లని నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**రోడ్డుపై చెత్త వేయిన యాజమాన్యాలకు జరిమానా**

ఖమ్మం 45వ డివిజన్ స్టేషన్ రోడ్డులో బాలాజీ బార్ యాజమాన్యం రోడ్డు మీద చెత్త వేయడంతో మున్సిపల్ అధికారులు రెండు వేల రూపాయలు జరిమానా విధించారు. అదే డివిజన్‌లోని ఫోటో ఫ్రేమ్ వర్క్‌షాప్, పాన్ షాప్ యాజమాన్యాలు రోడ్డు మీద చెత్త వేయడంతో వారికి వెయ్యి రూపాయలు జరిమానా విధించారు. నగర పరిశుభ్రతను కాపాడేందుకు రోడ్లపై చెత్త వేయడం అడ్డుకునేందుకు కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హెచ్చరించారు.

**వైరా రోడ్డులో చెట్టు విరిగి వాహన రాకపోకలకు అంతరాయం**

వైరా రోడ్డులో పాత కలెక్టరేట్ భవనం ముందు ఓ పెద్ద చెట్టు ఒరిగిపడి, కొమ్మలు విరిగి రోడ్డుపై పడటంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర అసౌకర్యం కలిగింది. సమాచారం అందుకున్న వెంటనే డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (DRF) సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని చెట్టు కొమ్మలను తొలగించారు. రోడ్డు మరియు ఫుట్‌పాత్ పూర్తిగా పరిశుభ్రం చేసి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు. ఇటువంటి అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే నగర పాలక సంస్థకు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.

**ఆస్తి పన్ను బకాయిలపై 90% వడ్డీ తగ్గింపు – చివరి మూడు రోజులు**

ప్రభుత్వం అందిస్తున్న వన్ టైం సెటిల్‌మెంట్ (OTS) ద్వారా ఆస్తి పన్ను బకాయిదారులకు 90% వడ్డీ మాఫీ పొందేందుకు మార్చి 31 చివరి తేదీ. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 15,376 మంది బకాయిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ప్రతి డివిజన్‌లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక బిల్ కలెక్షన్ కౌంటర్ అందుబాటులో ఉంచారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మున్సిపల్ సిబ్బంది సేవలు అందించనున్నారు. SMS ద్వారా బకాయిదారులకు సమాచారం పంపడం జరుగుతోంది. అలాగే ఆఫీసుకు వెళ్లకుండానే PhonePe, Google Pay, Paytm, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా పన్ను చెల్లించుకునే అవకాశం ఉంది. మార్చి 31 తర్వాత వడ్డీ మాఫీ అవకాశం లేకుండా పోతుందని అధికారులు స్పష్టం చేశారు. కనుక పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ ఇంటి పన్ను చెల్లించాలని సూచించారు.

**వైరాలో ఘనంగా ఇఫ్తార్ విందు**

**వైరా - మహా.**

వైరా పట్టణంలోని మసీద్‌లో ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో గౌరవ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, రంజాన్ ఉపవాసాలు ఆధ్యాత్మిక స్థైర్యాన్ని, మానవతా విలువలను పెంపొందిస్తాయని అన్నారు. పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులను వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఏదునూరి సీతారాములు, శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు తదితరులు పాల్గొన్నారు. ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది.